ఆశ

యం. వి. రామారావు

1

మండువేసవి. మిట్టమధ్యాహ్నం. వేడిగాడ్పులు. నిర్మానుష్యమైన రోడ్లు. ఆకలితో వికారంగా అరిచే పక్షులు - కాకులు ఒకేపనిగా చేసే గోల. ఎప్పుడప్పుడు సోడా, లైమ్‌జ్యూస్ కేకలు.

ఈ ఎండని, వేడిగాడ్పులని లక్ష్యపెట్టనట్టు ఊరికి ఒకమూల చిన్న వీధిలో ఒక ...గారింట బయలువెడలి, ఆ ఇంటి పరిస...రాలనుదాటి సాధ్యమైనంత దూరం పోయేం...కు ప్రయత్నిస్తోంది ఒక జోలపాట - ...న్నని కంఠం - ఆ కంఠం సంగీత విద్వాం...ల క్రింద ఏళ్లతరబడి తరిఫీదు పొందక...యినా, శ్రావ్యంగానూ, సహజంగానూ ...ంది. పాటలో అర్థం ఏమీ లేకపోయినా కంఠంలోనుండి వెలువడిన, అది తనలో...దో అమాయకత్వాన్ని జీర్ణించుకోని...రని ఏదో కోరికను వెలిబుస్తున్నట్టు, తెలి...ని ఎవరినో జాలిగా సహాయం అర్థి...న్నట్టు ప్రతిధ్వనిస్తోంది.

మట్టిగోడలు, పూరిల్లు అయినా, గది ...భంగా అమర్చబడిఉంది. ద్వారానికి ...రకరకం 'కర్టెన్లు' - గదికి కిటికీలంటూ ...లేవు. ద్వారంగుండా వచ్చే వెలుగే, గదిని కాంతివంతం చేస్తోంది. ద్వారానికి దగ్గరగా ఒక పాత కుట్టుమిషను. క్రిందని, బల్లమీద కత్తెర, కత్తిరించిన గుడ్డలు. ప్రక్కనున్న గూటిలో తయారయిన దుస్తులు, వేరువేరుగా పేర్చిఉన్నాయి - రవికలు, దాడీలు, చిన్నచిన్న గౌన్లు—

ఉయ్యాల ఊచుతూ పాడుతున్న నాగమణి మనస్సు పాటమీదా లేదు - ఉయ్యాలలో నున్న 'పాప' మీదా లేదు. కలగంటున్నట్టు, ఎదురుగా నున్న గోడను చూస్తున్నా యామెకళ్లు - గోడ కూడా ఖాళీగానే ఉంది - దానినుంచి కూడా ఆమె కర్థమయ్యే దేమీ లేదు. ద్వారానికెదురుగా, మంచంమ్మీద కూర్చున్న ఆమె ముంగుర్లు, వీచేగాలికి ఎగిరి, నుదుటిమీద నుండి, ఆమె కళ్ళలో పడుతున్నాయి. ఎర్రటి ఆమె పెదవులు, పాట కనుగుణంగా కదులుతూ విర్చి పేర్చినట్టున్న పలువరుసని వెలిబుస్తున్నాయి. అందమైన ఆ ముఖానికి మరింత ఆకర్షణకలుగ జేస్తున్నాయి ఎర్రటి బొట్టు, రెప్పలకున్న కాటుక—

పాటలోనిమధురస్వరాలకి, ఊచేటప్పుడు తల్లి చేతులగాజులు చేసే చిన్న చప్పుడుకి నిద్రపోయిన పాపాయి ఉఛ్వాస నిశ్వాసాలు వీచే గాడ్పులలో కలిసిపోతున్నాయి.

పాపాయి నిద్రపోయినా ఆమెపాట ఆపలేదు. నోరు పాడుకపోతోంది కాని, ఆమె మనస్సు ఏవో సమస్యలని పరిష్కారం చసేటందుకు దారులు, తెన్నులు వెతుకుతోంది.

ఎందుకో ఈరోజామె మనస్సు విచారంగా ఉంది బ్రతుకులోని బాధలు, దుఃఖం ఆమెకు అలవాటయిపోయినా, వాటిని రోజూ ఆమె పట్టించుకోకపోయినా, ఈరోజు నాలుగేళ్ళనాటి ఒక తారీకు ఆమెకు జ్ఞాపక మొస్తోంది. ఈరోజుటి తారీకే!

ఆమె కుడిప్రక్క గోడకుంది ఒక యువకుడి 'బస్టు' ఫోటో పెద్దది. ఆ పెదవులమీద అనాయకంగా నవ్వు - చిన్న మీసకట్టు - నొక్కునొక్కుల క్రాపు - చురుకైన కన్నులు - ఆ కన్నులే తనని లాంగదీసుకున్నాయి! బానిసగా చేసుకున్నాయి వాటికి తనని! మరుగుపడ్డ ఆశలని రే... చేయి!

పటానికి అలంకరించిన గులాబీపూ... వాడిపోయిందప్పుడే. అగరువత్తులు ...పోయి, ఒకప్పుడు తమున్నందుకు చిహ్నంగా వదిలాయి వాటి జాడలు అద్దం మ్మీద.

బయట గుమ్మంలో అలికిడయింది పదమూడేళ్ళ అమ్మాయి గుమ్మంవద్దకి వచ్చి పిల్చింది - "అమ్మగారూ!" - ఆమె కుడిచేతిలో మడచిన వాయిలు గుడ్డ ఉంది. రెండవ చేతితో, అప్పుడే వేసున్న జడ సరిజేసుకుంటూ లోనికి వచ్చేందుకేదో అభ్యంతరమున్నట్టు నిల్చుండిపోయిందామె. ఒంటిమీద కాస్త ఖరీదైన బట్టలు, కాళ్ళకు కుంకుమరంగు స్లిప్పర్లు. ఒకరకంగా కలవారి పిల్లలానే కనిపిస్తూంది.

నాగమణి ఈ ప్రపంచంలోనికి వచ్చిన దానిలా అయి, పాట ఆపి, అంది. "రా కాంతం!" నాగమణి ఆమాట లనడమే తడవుగా ఆ అమ్మాయి గదిలోనికివచ్చి, ఏదో తొందరపని అవతల ఉన్న దానిలా, ఎటో పోవాలన్నట్టు గబగబ చెప్పాక పోసాగింది, కీచుకగొంతుతో - "అమ్మగారూ! ఒస్తూ ఉంటే దారిలో రత్నమ్మగారు కనిపించి ఇది మీ కిమ్మన్నారు-" బాడీ జేబులోనుండి ఐదు రూపాయలనోటుతీసి అందించింది. నాగమణి ముఖం

సంపూర్ణ శరత్ సాహిత్యం
*40 పుస్తకాలలోనూ..
14 సంపుటములుగానూ...
వెలువడినాయి! వివరాలకు .....
దేశికవితామండలి, విజయవాడ2

వసంత్ సబ్బుతో


నిత్యం వసంత ఋతువే.
నాణ్యమైన సబ్బు సరసమైనధర.
వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
విజయవాడ.

వికసించింది కాంతం. ఆ డబ్బుకోసం రత్నమ్మగారింటికి రెండుసార్లు వెళ్ళింది తను పాపకి పాలడబ్బా కావల్సొచ్చి. కాంతం ఆగకుండా ఎక్స్‌ప్రెస్ బండీలా చెప్పుకపోతోంది. "పిల్లల జుబ్బాల డబ్బు, రేపు బంట్రోతుద్వారా పంపుతానన్నారు- అన్నట్టు - ఇవాళ మిషను వేసేదా అమ్మగారూ ? కత్తిరింపు ఒచ్చేసినట్టేగా... అన్నట్టు చిన్న జుబ్బాకి బట్ట కత్తిరించాలండీ - మా చిన్నతమ్ముడు రోజూ మరాం చేస్తాడు వాడికో లాల్చీ కుట్టిఇవ్వమని పెట్టెడు బట్టలున్నా - పోనీ - ఈ వాయిలు చూడండి - బావుందంటారా ? ఇదివాళ కత్తిరించి మిషను వేస్తాను-"

నాగమణి చిన్న నవ్వు నవ్వి అంది - "చేతికుట్టే నీ కిష్టమన్నావ్ కదూ ?" కాంతం అడ్డంగా తల ఊపి అంది - అప్పుడెప్పుడో అన్నాను - ఇప్పుడు నామనస్సు మారిపోయింది. ఎంత గబగబా ఎంచక్కా కుట్టేయొచ్చు మిషనుమీద ! కుట్టు బాగా ఒస్తే మిషను కొంటానంది అమ్మ !"

నాగమణి మంచంమీదనుండి లేచి, కుట్టుమిషను ముందున్న స్టూలుమీద కూర్చొని చేతులు మిషను బల్లమీద ఆన్చింది. కాంతం మిషనుదగ్గరకువెళ్ళి చక్రాన్నొక్కసారి తిప్పింది, తను మున్ముందు ప్రావీణ్యత సంపాదించబోయేందుకు ఉపకరించే యంత్రం తన స్వంతదిగానూ, తన పిడికిట ఇమిడేటంత చిన్నదిగానూ ఊహించుకుంటూ - నాగమణి నవ్వుముఖంపెట్టి మెల్లిగా అంది-"కాంతం! నీకు చాలా ఆశాభంగం ఇవాళ...నా ఒంట్లో నిన్నరాత్రి నించీ ఏమీ బాగోలేదు - ఇప్పుడూ ఏమీ తగ్గలేదు - ఇవాళ కేమీ అనుకోక్కూ - రేపట్నించి అంతా మామూల్లే."

ఆ మాటలంటూ, బుజ్జగిస్తున్నట్టు కాంతం భుజాన్ని తట్టింది నాగమణి - నిజంగా ఇది పెద్ద ఆశాభంగమే ఆ అమ్మాయికి -గంతులు వేసే మనస్సుతో వచ్చింది, ఇవాళ కొత్తపని నేర్చుకుందామని. ముఖం వాడింది కొద్దిగా - కాని ఆవిడ చెప్పిన కారణం "ఒక్క పావుగంటే - ఒక్క పదినిముషాలే నేర్పండమ్మగారూ" అని అన్నా నోట అనిపించింది కాదు - ఇన్నాళ్లూ ఆవిడ ఒక్కనాడన్నా ఒంట్లో బాగు లేదనలేదు - చాలా బాగుండకపోయి ఉండాలి ఆమె ఒంట్లో ఇవాళ ఆమాట లనడానికి - ముఖంలోని నిరుత్సాహాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తూ అంది - "జ్వరంకాని వచ్చిందా అమ్మగారూ?" మనస్సులో బాగులేదంటే ఆ అమ్మాయికేం అర్థమౌతుంది? నాగమణి జవాబుగా అంది - "గుండె బరువుగానూ అదోలా ఉందమ్మ-

"ఇతని వంటిమీద సీవాకొ క్ర విరగ కొట్టావని ఇతడు ఫిర్యాదుచేస్తున్నాడు. నీ సమాధానం? "

"అది కేవలం ప్రమాద వశాత్తుజరిగింది! "

"నీ వావని బుద్ధిపూర్వకం గా నే చేశావంటున్నాడు అతను? "

"కొట్టటం విషయం కాదండీ నేను మనవిచేస్తున్నది. కర్ర విరిగిపోవటం గురించి"

* * *

"అమ్మగారూ! పని చేయనివి ఏమన్నా ఉంటే మరమ్మత్తు చేస్తాను. "

"ఆయన మేడ పైనఉన్నారు వెళ్లు. "

మీ యింటికి రేడియో ఎంతయో అవసరము-

ఈ అద్భుతమైన క్రొత్త రేడియో బ్యాటరీని

మీ సెట్టుకు వాడిచూడండి

శక్తి
ఇమిడియున్నదీ
కొనుటకు చవుక అయినదీ
నమ్మకము గలిగినదీ
దీర్ఘకాలము పనిచేయునదీ

EVEREADY
TRADE MARKS
MINI-MAX
ఎవరెడీ మినిమాక్సు రేడియో బ్యాటరీలు

నేషనల్ కార్బన్ తయారు

ఇతర రేడియో బ్యాటరీలవలెగాక ఈ "ఎవరెడీ" "మినిమాక్సు" రేడియో బ్యాటరీలలో అధికశక్తినిచ్చు పదార్థములు ఎక్కువగా ప్రతి మనాంగుళమునందు యిమిడ్చబడినవి. ఈ సెల్లు చదునుగానూ, పలుచగానూ నిర్మింపబడి తక్కువ సైజు బరువును గలిగి యున్ననూ, పూర్తిశక్తినిచ్చి దీర్ఘకాలము పనిచేయును.



మీరిచ్చు డబ్బు దాని వాస్తవమైన పనితనమునకు గాని, ప్యాకింగుకు గాదు.

NCM 3903

★ ఆశ ★

"నువ్వలా వెళ్ళినప్పుడు దారిలో నరుసుకి, శశికి చెప్పేస్తావు కదూ?" ఆ అమ్మాయి మెల్లిగా తలఊచి, మసను బల్లమీద ఉన్న నాగమణి వ్రేళ్లనుచూస్తూ నిల్చుంది. సాయంత్రంవరకూ ఉందామని వచ్చిన తను [illegible] వెళ్ళిపోలేక - ఇద్దరిమధ్యా కాలంలోని ఒక నిముషం మౌనంగా గడిచిపోయింది. నాగమణి తన ఆలోచనలలో మునిగిపోయింది. కాంతం వ్రేళ్లతో బల్ల మీద లయ వేస్తోంది.

ఏమీ తోచకపోవడంవల్లనో, లేక చెప్ప వల్సిన సంగతిలానో జ్ఞాపకం వచ్చినట్టుంది కాంతం- "అన్నట్టు! మొన్ననో ఎప్పుడో- సాయంత్రం - మా ఇంటి ప్రక్కనించి కృష్ణారావు మాష్టారు వెళ్తూ పలకరించేరు నన్ను" - అక్కడ ఆపిందామె - ఆ పేరు వినగానే నాగమణి ఉలికిపడింది. రక్తం ఒక్కసారిగా ఆమె ముఖంలోనికి చిమ్ముకొచ్చింది... ఏమిటన్నారో ఇంకా అడుగుదామనుకుంది, కాని వెంటనే సంబాళించుకుని మనస్సు ఆ పేరునుండి మరల్చుకుంది - తనమీద తనకే చీదరింపు కలిగింది. ఆ పేరంటే ఎందుకలా స్థావమిస్తుంది మనస్సు, ఎంత నిగ్రహం చేసుకుందుకి ప్రయత్నించినా? కళ్లసందులోనుండి వాడిపోయే పూలమధ్యనున్న ఫోటోని చూసిందామె - చిన్న మీసకట్టు - చురుకైన కళ్లు - నొక్కు నొక్కుల జుత్తు - ఎంత ఆకర్షణ ఆ కళ్ళలో! ఆకర్షణనుంచి తప్పించుకోనేందుకు చూపులు మరల్చింది. జంకుతూ అంది కాంతం - "ఏమన్నారో తెల్సా అమ్మగారూ? మీ మాష్టరమ్మ బాగా పాఠాలు నేర్పుతోందా? నేర్చుకో - బాగా నేర్చుకో - బాగుపడడానికి అదే దారి" కొంచెం ఊరుకొని అంది కాంతం - "జబ్బు పడ్డారో ఏమో - బాగా నీరసంగా ఉన్నారు - ముఖం బాగా లాగేసింది -"

ఇంకేమీ అనలేదా అమ్మాయి - నాగమణి ముఖంలోని మార్పు లామె కేమీ అర్థం కాలేదు కాని, ఒకటి తెల్సు ఆ పదమూడేళ్ల అమ్మాయికి - కృష్ణారావు గారు అమ్మగారిని పెళ్ళిచేసుకున్నా అవిడంటే పడదని - పది నెలలయి తనిక్కడికొచ్చి నేర్చుకుంటోంది కుట్టుపని - కాని ఒక్కనాడైనా అతనిక్కడికొచ్చినట్టు ఆమెకి గుర్తులేదు. అతను తనతో అన్నమాటలలో ఏదో వ్యంగ్యం స్ఫురించిందామెకి.

నాగమణి ముఖం చిన్నది చేసుకొని ప్రక్కకు తిప్పుకుంది. ఆమె కన్నులు కోపంతో బరువెక్కాయి. దుఃఖం గొంతుక వరకూ వచ్చింది. ఆపిల్లముందు, తన ఆవేశాన్నీ, దుఃఖాన్నీ అపుకొనేందుకు తన శక్తినంతా వినియోగించింది. తనస్థితి ఆమె తెలుసుకోకుండా గట్టి ప్రయత్నం చేస్తూ అంది - "సరేకాని - ఎండలో వచ్చేవ్ - కాసిని నీళ్లు తాగు -"

"ఒద్దండీ - వెళ్తాను - రేపు, ఈ వేళకే రమ్మంటారా? ఒంట్లో బావుండకపోతే ఒద్దు." ఆమె అడ్డువస్తూ అంది.

"రేపు తప్పకుండా రా! విన్నవసరంగా కష్టపెట్టేను. వాళ్ళతో చెప్తావ్ కదూ?"

అలాగే అన్నట్టు తల ఊచుతూ, వచ్చినప్పటికన్న మెల్లగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయిందా అమ్మాయి. ఆ పిల్ల వెళ్ళగానే వెలిగక్కుదామనుకున్న దుఃఖం వింతగా మాయమైంది నాగమణికి - స్టూలు మీదనుండి లేచి, వెళ్ళి తిరిగి మంచంలో కూలబడి, గోడకు చేరబడిందామె - ఇందాకటి కోపరేఖలుకూడా మాయమయ్యాయి ఆమె ముఖంనుండి. ఆవేశం గుండెలలో తేలి వెళ్లి ఆమె మెదడుకి పని కలిగిస్తోంది. కోపానికీ, దుఃఖానికీ బదులు ఆమె మనస్సేవో వంకర, టింకర దారులలో ఎంతో వేగంగా పరుగులెడుతోంది - ఒక సెకండు ఒక ఆలోచన - దాని ననుసరిస్తూ, దానికనుగుణంగానూ, గొలుసుకట్టుగానూ ఉండక, మరుసెకండు ఇంకేదో ఆలోచన ఆ వరుసని పాడుజేస్తుంది. మొత్తానికి ఆమె భావాలను ఆమె సరిగ్గా అనుసరించలేకపోతోంది. ఫోటోలోని ముఖం ఆ ఆలోచనలలోనుంచి తొంగిచూస్తోందామె గుండెలలోకి; ఆ జుత్తు! ఆ కళ్ళు! ఆ మీసకట్టు! ఏదోఒకటి ఆ మూడింటిలోనూ మనస్సులో ఆ ముఖానికి రూపం దిద్దుతూ.

నాలుగేళ్ల క్రిందట ఈరోజు - ఎందుకనుకోవాలి? ఎందుకు గుర్తుతెచ్చుకోవాలి ఆ రోజు? నాలుగేళ్ళ క్రిందటిది? పోయిన ఘడియలలా గాలిలో కలిసి, కళ్లకు కనుపించకుండా, ఎక్కడికో రెక్కలు కట్టుకపోతాయి, ఊహించనంతటి వేగంగా! పాతస్మృతులు తలపుకు తెచ్చుకుంటే ఉందా ఏమన్నా లాభం? మన బాధ నష్టాలతో ప్రమేయం లేకుండా అవి అలా ఒకసారి మనస్సులో కదిలి ఆడి, పోతాయేమో! ఆ ఘడియలలో జరిగిన సంగతులు!

పిచ్చికదూ? ఎందుకు తనివాళ ఆ ఫోటో చుట్టూ హారం వెయ్యాలి? అగరువత్తులు వెలిగించాలి? ఆ ఫోటో అయినా ఎదుకుండా.

అతిమూత్రవ్యాధి
వారం రోజులలో
నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు అరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P.W)

ప్రసిద్ధమైన నంజనగూడు పండ్లపొడి వారి

అగత్యమైన కుటుంబ ఔషధములు

కాస్మస్ — కస్తూరి మాత్రలు...సీసా 0-6-0

కర్జన్ — గోరోజన మాత్రలు... " 0-8-0

బాలక్స — విరేచనమగుటకు మాత్రలు... " 0-6-0

మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు

యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.

డాన్క్విక్ సెట్

వెల రెండురూపాయలు

పోస్టు ఖర్చులు ప్రత్యేకం

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.

ఠీ ఇంట్లో? ఈ ఇంటితో కాని, దాని మనుష్యులతో కాని సంబంధం లేదనుకున్న వ్యక్తిది? ఛీ! తన కేమాత్రం గౌరవం లేదు- తన కేమాత్రం భక్తి లేదు-విశ్వాసం పోయిందేనాడో! తనకూ అందున్న వ్యక్తికీ సంబంధం ఏనాడో తెగిపోయింది - కాని, ఎందుకు వేసింది తను గులాబిదండ ఇవాళ? వాలుగళ్ళ క్రింద ఈరోజు - ఆ రోజే కదూ తన నీ స్థితికి తెచ్చింది! బ్రతుకులో దిగువ మెట్టుకి! కాని ఒక్క ఏడు - ఒక పూర్తి ఏడాది... సౌఖ్యం - ఎన్ని తియ్యని తలపులు - మల్లెపందిళ్లు - లతలు - వాటిక్రింద సేదదీరుతున్నట్లు - హాయిగా నిద్రపోతున్నట్లు - చల్లటి పానకం తాగుతున్నట్లు! అంత ఆనందానిచ్చే ఆ స్మృతులు! ఆ తియ్యటి అనుభవాలు!

ఛీ! తన కేమీ గౌరవం లేదు! తన కేమీ కాదా బొమ్మ! పేపర్లలో కనబడే అందమైన ముఖాలని చూసినట్లు, ఒక్క నిముషం చూసి, నిరసనగా త్రిప్పేయగలదు తను పుటని - మరి త్రిప్పరాదూ? త్రిప్పి ఏమీ లేకుండా చేసుకోరాదూ? ఆ ఫోటో తీసి విసరేయరాదూ అవతల? అవన్నీ తన కిష్టమే ఆపని తప్పకుండా చేస్తుంది తను సాధ్యమైతే!

వాలుగళ్ళ క్రిందట ఈ రోజు, ఈ ఊరిలో దిగింది తను, ఆ మనిషితో, మూడువందలమైళ్ళు ఏమీ కానట్టు దాటేసి - ఒక పుష్పకవిమానం మోసుకవచ్చి పడేసింది తన్నిక్కడ - క్రొత్త జీవితం, క్రొత్తపుటలతో మొదలయింది - ఆరోజు కట్టుకుంది తనొక పెద్దమేడ - లతలతో, పువ్వులతో - మెత్తమెత్తటి పరుపులతో - గొప్పగొప్ప చిత్రాలతో నిండిన మేడ! మెడనిండా నుంచేవి పాలరాతి మెట్లు—.

ఆ కళ్లు, ఆ ముఖం అప్పుడు కంటబడకపోతే ఇప్పటి తన జీవితం ఎలా ఉండి ఉండును? ఇప్పుడు తను ఏ మెట్టుమీద ఉండేది? అది వెర్రి - అలా అనుకోవడం - ఇదే మంచికే అని ఎందుకనుకోరాదూ? కాను ఎందుకనుకోకూడదు?

ఎలా అనుకుంటుంది? ఆమె స్పష్టి అనుకోకుండా కుడిచేతిమీది వల్లట మచ్చమీదికి వెళ్లింది - రక్తం కారి, గాయం మానేక మిగిలినట్టుంది అది! అలాటివెన్నో ఒంటినిండా! ఎంత స్వర్గానందం అనుభవించింది తను?!

సంఘం గాని నియమాలు, ఆచారాలు గడ్డిపోచలా తోసిం చేసి కళ్ళకి ఆరోజుల్లో - ఆ ముఖమే చేయించిన దంతపని! 'ఎంత వెర్రిగా ప్రవర్తించేను' అనుకోగలదా తను? లేదా అటుతరవాత అనుభవించిన ఒక ఏటి ఏడాది సుఖాన్ని తక్కిన రెండేళ్ల యాతనతో తూచగలదా తను?

ఒక కాకి గంతులు వేస్తూ గుమ్మంవరకూ వచ్చి గదిలోనికి తొంగిచూసింది - ఆమె దాని ఆ గమనాన్ని అడ్డుపెట్టేందుకు ఏ ప్రయత్నం చెయ్యకపోగా అది గదిలో కొక్క గంతువేసి వెంటనే తన సాహసానికి తనకే ఆశ్చర్యం వేసి, భయంపుట్టి



★ ఆశ ★

ఎగిరిపోయింది, ధైర్యం చిక్కబట్టుకొని మరోకసారి వచ్చేందుకు.

నిద్రపోతున్న పాపమీదకు వొళ్లోయి నాగమణి కళ్లు-ఎందు కంత ధైర్యంచేసింది తను? ఎక్కడినుండొచ్చింది తనకా సాహసం! తన వంశం - తన గౌరవం! తన కుటుంబగౌరవం - తల్లిదండ్రులకు కలగబోయే తలవంపు - చెల్లెళ్ళ పెళ్ళిల్లు - ఈ సమస్యలన్నీ తన బుర్రలో పరుగెత్తక పోలేదు, ఇటువేపు అడుగువేసిన ఆరోజు - కాని అవేవీ అంత పెద్దవిగా తోపించలేదు తనకి — తన కళ్ళ ముందు కదలి ఆడే దా ముఖమే అప్పుడు - వశపరచుకునే కళ్లతో - నొక్కునొక్కుల క్రాపుతో - దానిఆజ్ఞ నెరవేర్చింది తాను.

"నా జాతి వేరని గుర్తించుకో - యీడు. మీ కుటుంబ మర్యాద - మీజాతి అహంభావం, ఏవీ నిన్ను ఆటంకపరచటంలేదూ?" అన్నాడాయన ఆరోజు, చిలిపిగా తన కళ్లలోకిచూసి నవ్వుతూ - అప్పుడు తనమనస్సు నిరసనగా నవ్వి, ఆ అభ్యంతరాన్ని అణగద్రొక్కింది - "ప్రపంచపు టంచులవరకూ వెళ్తాను మీతో అవసరముంటే" అనుకుంది తను!

అతనిమాష్టరు ట్రెయినింగుపోయింది- ఆ అర్ధరాత్రి వేళ తను, తన భావిస్వర్గానికి నాయకుడితో ప్రయాణమయిందీఊరు అతని అభిమాన కుసుమంగా - ఎర్ర గులాబీగా - తరువాత తమ ఇద్దరి బంధుత్వాన్నీ న్యాయబద్ధం చేసింది ఆఫీసు -

నాగమణి కళ్లు మూసుకుంది నీరసంగా - మరి...? ఎర్రగులాబి వాడిపోయిందికదూ? వాడిపోలేదు ... వాడిపోలేదు ... అతని మకుటంనుండి దిగజారిపోయింది... దేముడి పతానికి తగిల్చినపువ్వు క్రింద పడ్డంతమాత్రాన వాడిపోతుందా? ఎర్రగులాబీపువ్వు స్వర్గపుమెట్లమీదుగా స్వర్గాన్ని చేరి, ఒక్కసారిగా మెట్లన్నీ దిగడానికన్నా సమయం లేనిస్థితిలోపడి, నరకంలోకి పడిం దొక్క పెట్టున... కాని అక్కడి పరిమళం కొంత, స్మృతులు కొన్ని తనతో తెచ్చుకుంది, ఎప్పుడూ తనక్కడ ఆ స్వర్గంలో గడిపిన రోజులు మరపురాకుండా - ఉయ్యాలలోని పాపని మరోకసారి చూసింది నాగమణి అక్కడి పరిమళం! ఈ చిన్న అమాయికపు ముఖమేనా?!!



2

దీపంపెట్టి, పాపకి పాలుపట్టి పడుక్కోపెట్టింది నాగమణి - ఉయ్యాలకి ఒళ్లు తగలగానే నిద్రపోయాడు పాప అమాయకంగా ఉన్న ఆ ముఖాన్ని చూడగానే జాలివేసిందామెకి - తలవంచి ముద్దుపెట్టుకుంది ఆ చిన్న లేత పెదవులని -నిద్రపోతున్న పిల్లల్ని ముద్దుపెట్టుకోకూడదంటారని తెల్సు తనకి, కాని తనకాబుద్ధి పుట్టినప్పుడు, అందులో తనకు ఆనందం, తృప్తిఉన్నప్పుడు ఎందుకు మానెయ్యాలా పని - అది తన మతంలో లేదు ఆదినుండీ.

వెన్నెల గడపమీద పడుతోంది.

ప్రక్కయింటి నాయుడు తల్లి పోయినేడమ్మ ఏడేళ్ళక్రిందట పోయిన రెండో కొడుకు కోసం శూనిరాగాలు తీస్తోంది-

దూరంగా బండిర్రాడు వెన్నెల సమృద్ధి విస్తూ, జానపదగీతం ఆలాపన చేస్తున్నాడు, సంగీతమంతా తన కొచ్చేసునన్నట్టు, గొంతులో స్వరాలని కలగా పులగంచేస్తూ-

వీధికొసని, క్షయరోగపు భార్యతో కాపురముంటున్న మంగలి పైడయ్య తన సన్నాయిలోనుండి మధుర స్వరాలని ప్రసారం చేస్తున్నాడు

వేడి తగ్గింది - గాలి అంత చల్లగా కాకపోయినా హాయి కలిగిస్తూ వీస్తోంది-

నాగమణి మిషను ముందుకూర్చొని ఆలోచిస్తూ మెల్లగా జాకెట్టు కుడుతోంది - ఆ రాత్రివేళ మిషను శబ్దం పాపాయికి జోలపాటలా ఉంది.

ఏవేవో జ్ఞాపకానికొచ్చి ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది - "నా ఆనందానికి నేనే రాణిని...అతను రాజు" అనుకున్న ఆరోజు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా తన మీద తనకే అసహ్యం కలుగుతుంది - ఎంత చిలిపితనం! ఎంత తెలివితక్కువతనం అలా అనుకోవడం! అయినా అప్పుడలా అనిపించడంలో ఏముంది ఆశ్చర్యం? ఎన్నో చిలిపి ఆలోచనలలో ఇదొకటి - ఆ ఆలోచనలే ఇచ్చేవేమో తృప్తిని!

ఆ సంవత్సరమల్లా ఒక్కనాడన్నా అతనింటికి ఆలస్యంగా వచ్చిన తరుణం ఉందా అని ఆలోచించసాగింది - లేదేమో! ఆఖరికి పిల్లలకి ట్యూషన్లుకూడా చెప్పేవాడు కాదు - తను ఉండాలెప్పుడూ కళ్ళముందు.

నాగమణి ఈ ఆలోచనలకి భంగంకలిగించింది కోపం - అంత జాగ్రత్తగా పహారా ఇస్తున్నా ఎలా ప్రవేశిస్తాయీ ఆలోచనలు

తన బుర్రలో - ఛీ! గతంతో ప్రయాణం చేస్తోందా తను! ఎదురుగా ఉన్న పటం తీసి విసరేస్తే ఈ ఆలోచనలకి తావుండదు - ఆ పటంమీద కలిగిందామె కెక్కడలేని ద్వేషం - కాని తనని తాను సంబాళించుకుంది - రెండేళ్ళ శిక్ష అయ్యాక ఆ నరకంలోనుంచి ఒక్కసారి ఇదివరకటి స్వర్గాన్ని అందుకోకపోయినా మధ్యనున్న ఈ లోకంలో ఉంటోంది తను - కాని ఆ పటంలోని ముఖం దిగజారిపోతోంది పాతాళానికి - నరకానికి! అది తనకి కొంత తృప్తి! మనస్సుకు శాంతి! ఉండనీ ఆ పటం! ఏం చెయ్యగలదది తనని!

చేతులు అలవాటు చొప్పున ప్రయత్నం లేకుండానే జాకెట్టు ముక్కల్ని కలుపుతున్నాయి. మనసు కుట్టుకపోతోంది - దీపపు చిన్న కాంతిలో కంటిచుట్టూ, అశాంతివల్ల, దుఃఖంవల్ల పడ్డ నల్లటి చక్కలు కానరావటంలేదు - ఆ కాంతిలో ఆమె ముఖం మరింత అందంగా ఉంది.

ఒకసారిగా కుట్టుపని ఆపి, చెవియిచ్చింది నాగమణి - దూరంగా ఉన్న ఒక వీధిలోనుండి ఏవేవో కేకలు వినిపించేయి ఆమెకు. దేనినో తరుముకొస్తున్నట్టు - చెవొగ్గి వింటోందో లేదో, ఆ గోల, కేకలు దగ్గరయాయి - రానురాను, హోరులాటి గోలపోయి మధ్యమధ్యని మాటలు స్పష్టంగా వినిపించసాగేయి.

“తన్ను! తగల్ని! చితక్కొట్టు! సరసం ఎలా ఉందిప్పుడు! ఇంకోటిచ్చుకో! మరొకటి!”

ఒక్క అరనిముషంలో అది దగ్గరయింది. ఒక మూక పరుగెడుతున్న చప్పుడు. గోల! మూకంతా ఆమె వీధివైపు వస్తున్నట్టుంది - అనుకోవడమే తడవుగా, తారాజువ్వలా ఒక వ్యక్తివచ్చి, ఆమె గదిని ప్రవేశించి తలుపు వేసుకున్నాడు. తన కళ్ళను తానే నమ్మలేకపోయింది నాగమణి!

అతను!!!

నాగమణి కొయ్యలా నిలబడిపోయింది లేచాక ఒక్కక్షణం - బైటికేకలు ఆమె చెవినిప్పుడు తగలడంలేదు -

బైటమూక ఇంటిముందు నిల్చొని గోల చేస్తున్నారు కాని ఇంటిగడప ఎక్కడం కాని, తలుపు గుద్దడం కాని, ఏమీ చెయ్యలేదు.

“ఇప్పుడు కావాల్సొచ్చింది పెళ్లాం! ఇన్నాళ్లూ ఏమయిపోయిందీ గురువుగారికి కక్కర్లేకపోయింది!” అరుస్తోందొక బొంగురు గొంతు - ఒక కీచుగొంతు అంటోంది - “దుమ్ము లిరగ్గొడతాంరా! బైటికి రా! తాగేసి తందనాలాడితే ఇవతలాల్లేనంటోయి గాజు లెట్టుకున్నారు?”

“ఏటయింది? ఏటయింది?” ప్రక్కింటి సోమిదేవమ్మ, కంగారుగా బైటకువచ్చి పెద్ద గొంతుతో అడుగుతోం దందర్నీ - మూకలో ఎవడూ ఆమె గొడవ వినలేదు - ఆమె పెద్దకొడుకు ఆఖరికి ఆమె సహాయానికి వచ్చేడు. “కిష్టారావు మాష్టార్ని! తాగేసి ఆడాళ్ళని అల్లరెట్టేట్ట! ఓ యబ్బో! ఆడికెంతపొగరు!” “ఉంచుకున్న గైరి ఏటయినాది?” ఎవడో, ఎవరో ప్రశ్న - “ఈ పెళ్ళామయినాది గైరి అయినాది - ఇప్పుడింకోర్తి!” “ఓరి రంగా! ఓరి రంగా!” సోమిదేవమ్మ గుండెలు బాదుకుంది, ప్రపంచం ఏమీ ఇంతలో తగులబడిపోతోందని -

ఈ గొడవేమీ పడలేదు నాగమణి చెవిని. ఆమె అలానే నిలబడి, ఎదురుగా ఉన్న మనిషిని చూస్తోంది - అతను వేసుకున్న చొక్కా చిరిగిపోయింది. చిరుగుల గుండా కనిపిస్తోంది క్రరదెబ్బలవల్ల తట్లు తేరిన ఒళ్లు - నుదుటినుండి కారుతోంది, రక్తం - గదంతా గుప్పుమంటూ సారా వాసన. గడవేసి, దెబ్బతగిలినచోట తల గట్టిగా నొక్కిపట్టుకొని ఒకసారి వింతగా నాగమణి ముఖంలోనికి చూశాడతను - మాసిన గడ్డాం - అక్కడక్కడ నెరసిన వెంట్రుకలు, తలలో - ఎండిపోయిన శరీరం - ఆ కళ్ళలోనుంచి వచ్చిన చూపులు ద్వేషంతో నిండిఉన్నాయి. ఆ చూపులలోని అర్థం వెంటనే గ్రహించకపోలేదు నాగమణి. అటువంటి చూపులే తనూ అందించిం దామనిషికి. కాని, వెంటనే ఎదురుగాఉన్న ఆమనిషిస్థితి వాటినిమార్చేసింది - చిన్న గర్వంతోకూడా ఆమె మనస్సు నిండింది - చూపులు మరల్చుకొని, జోగుతూ వచ్చి, మంచంలో కూలబడ్డాడతడు. మంచంలో కూలబడగానే ఒంటిమీద స్పృహ పూర్తిగా పోయిందతనికి -

నిల్చున్న తన చోటునుండి కదలలేదు నాగమణి - అతను ప్రవేశించినప్పు డెలా ఉందో, ఇప్పుడూ అలానే ఉంది.

చిరిగిన చొక్కా - తట్లు తేరిన ఒళ్లు! ఒక చిన్న నవ్వు తృప్తిగా ఆమె పెదవులను వదిలింది - కాని మరుక్షణమే ముఖం తీవ్రంగా మారిందామెది. అప్పటి తన కర్తవ్యం కూడా మరిచి ఆలోచిస్తోందామె. ఆమె పెదవులు ఆవేశంతో వణుకుతున్నాయి - ఆమె కళ్లు నీళ్ళతో నిండాయి, తనమీద తనకు కలిగిన జాలివల్ల పాప, కడుపులో ఉంటూఉండగా, పెరట్లోఉన్న నూతి నుంచి ఇంట్లోకి, ఒక అరఫర్లాంగుదూరం, జుత్తు పట్టుక ఈడ్చి, గొడ్డును కొట్టినట్టు వెదురుబద్దతో కొట్టినప్పుడు ఆరోజు తన స్థితి! అతని కాళ్ళు పట్టుకుంది - పాదాలమీద తల కొట్టుకుంది - లేనిపోని అనుమానాలు తనమీద వద్దంది. ఆఖరికింక బాధ సహించలేక, అనుమానమున్నా పోరూ, జాలి తలచి వదలిపెట్టమంది - ఎంతవరకూ ఆనాడు తనమొర, అతని చెవిని పడింది? ఒళ్ళంతా ముద్దయింది రక్తంతో - సరి. ఆరోజు పూర్తిచేసింది, నరకంలో తన బాధల్ని - మరి అతను గాలేదింటికి - వచ్చినా తను తలుపువేసి ఉండును ముఖంమీద - ఇవాళ! తనేస్థితిలో ఆరోజుండేదో ఆస్థితిలో అతనివాళ! ఒంటినిండా తట్లు - తలమీద గాయం - కళ్లు ఆమెను తెలియకుండానే మూసుకున్నాయి తృప్తిగా - మరుక్షణమేవిడి, తేలికగా చూశాయి మంచంమీద స్మారకం లేకుండా పడిఉన్న ఆ శరీరాన్ని.

ఆమె ముఖంలో ఏమాత్రం ఆత్రుతా లేదు. ఇప్పుడు తన కర్తవ్యం ఏమిటి? మూలనున్న నీళ్లకుండ, గ్లాసు కనిపించేయి. తన్నారోజు ఆ స్థితిలో వదిలిపెట్టేరు దిక్కూ మొక్కూ లేకుం[illegible]లిక ఎండిపోయినా నీళ్లుపోసేవారు [illegible]ండా - తనిప్పు డతనికి సహాయప[illegible] అది తన ధర్మమా? ఉయ్యాలలోని పాపముఖం అమాయకంగా కనిపిస్తోంది - బుద్ధుని విగ్రహం తలపుకొచ్చిందామెకి - ప్రశాంతమైన ముఖం - దయ, కరుణతో నిండిఉన్న కళ్లు - ఆమె కాళ్లు వెళ్ళాయి నీళ్లవైపు - గ్లాసుతో నీళ్లు తీసుకొని మంచాన్ని సమీపించిందామె - మనస్సులో మాత్రం అనుకుంటోంది - ఈపని సరైనది కాదు - తను

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.

సలహాకు **జి. వి. రెడ్డి & కో.** (రిజిష్టర్డు)

“భాస్కరాశ్రమము”

గోపాలపురం. తూర్పుగోదావరి

నపుంసక తైలం

అంగనరములు బలహీనత చెంది చిన్నదైనా తిరిగి యథాప్రకారము పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది

డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్, మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు (దక్కన్)

★ ఆశ ★

చెయ్యకూడదు అని - కాని చేస్తోంది - కర్తవ్యమా! కాదేమో! ఏదో ప్రబోధిస్తోంది - గుండెల లోతులలోనుండి-పాప ముఖం - ఇద్దరి కన్నులూ ఒక్కటే - ఎంత ఆకర్షణ వాటిలో!

గాయం చన్నీళ్లతో శుభ్రంచేసి కట్టు కట్టింది నాగమణి - తల సరిగ్గా మంచమ్మీద పెట్టి, ముఖాన నీరుజల్లి తువ్వాలుతో ఒత్తింది - అతని పెదవులు విడి, నోరు తెరచుకుంది, దాహం అన్నట్టుగా - గ్లాసులోని నీళ్లు పట్టిందామె.

వీధిలోని కోలాహలం అంతమయింది - ఎవరిమట్టుకు వారు ఇచ్చిన శిక్ష చేసిన తప్పుకి చాలన్నట్టుగా పోయేరు - బాగా రాత్రయింది - మనుష్యుల అలికిడి ఎక్కడా లేదు - వీధికుక్కలు మాత్రం ఉండుండి అరుస్తున్నాయి, వాటిలో అవి మాట్లాడుకుంటున్నట్టు—

అర్ధరాత్రయింది - నాగమణి కుట్టుపని చేసుకుంటోంది—

అతను మెల్లిగా కళ్లు తెరిచి, చుట్టూ కలియజూశాడు - మెడ ప్రక్కకు తిప్పి, పనిచేసుకుంటున్న ఆమెను చూశాడు - వెంటనే ఏదో గుర్తొచ్చినట్టు లేవబోయాడు - కాని కీళ్లు బాధపెట్టేయి - సగం లేచే స్థితిలో అలానే మంచంమ్మీద ఉండగా నాగమణి చూపులు కలిశాయి. ప్రశ్నార్థకంగా చూస్తోందామె - ఆమె చూపులు కలియగానే మరింత బలం తెచ్చుకుని ఒక్క ఊపున లేచి నిల్చున్నాడతను.

కుట్టుపని ఆపి లేచింది, నాగమణి - అతనిని సమీపిస్తూ అంది - "పడుకోండి!"

ఆ మాటలింకా వెలువడనే లేదు, కంచు గంటలా అన్నాడతడు - "పడుకోను!"

నాగమణి ఆశ్చర్యపోలేదా జాబుకి - "ఎందుకు?" ఆ గొంతుతోనే అంది - "పొరపాటయింది - ఇక్కడికి రావడం -" ఆ మాటలంటూ ఉయ్యాలలో నిద్రపోతున్న పాపని చూశాడతను నాగమణి నిరసనగా నవ్వి ప్రక్కకు తప్పుకుంది - కుంటుతూ నడుస్తూ ఉయ్యాలను సమీపించాడతను. ముఖంమ్మీద హేళనగా నవ్వు మెరిసింది. అలాటిగొంతుతోనే అన్నాడు. "నీపిల్లడు?"

బయట వెన్నెలపోయింది - ఇప్పుడంతా చిట్టచీకటి - కీచుపురుగులశబ్దం, పిట్టల కూతలు తప్పిస్తే అంతా నిశ్శబ్దం - కుక్కలు కూడా అరవడంలేదు. కుంటుతూనే గదిని వదిలి వీధిలోకి పోయాడతను, ఆ చీకట్లోనే. చీకటిలో కలిసిపోయే ఆకారాన్ని చూడాలని ప్రయత్నించింది నాగమణి లాభం లేకపోగా తలుపు గడవేసి, వెళ్ళి మంచంలో కూలబడింది. "నీ అబ్బాయి"— ఆ ఒక్కమాటా మారుమ్రోగుతోందామెకు చెవులలో. చేతులతో చెవులు నొక్కుకుని కళ్లు మూసుకుందామె.

3

"క్రిష్టారావు మాష్టారు పోయేడుట!"

"హాఁ! పోయేడూ? అనుకుంటూనే ఉన్నాను. ఆ తాగుడూ అదీ చూస్తే—!"

"కృష్టారావు మాష్టారు పోయేడు!"

ఒక్క సెకండు మౌనం—

"పీడ వదిలింది! పెళ్లాన్ని నానా బాధలూ పెట్టేవాట్ట కదూ అనుమానాలు కట్టి - తాగుబోతు వెధవ!"

"ఈ సంగతి తెల్సునా? కృష్టారావు పోయేడుట!"

"పోనీ ఊళ్ళో అల్లరి, అలికిడి కొంత తగ్గుతుంది."

"కృష్టారావుగారినాళ పోయేరు మాస్టారూ!"

"ఆఁ! నిజమే? మీరు వెళ్తున్నారా? అయినా చూడండీ ఈ ట్యూషన్లూ అవీనూ నాకు - ఊపిరి ఆడడం లేదు - అన్నట్టు మా కోసల్లుడికి వెంటనే టెలిగ్రాం ఇవ్వాలి రమ్మని - క్రిందటిసారి ఒక ఖాళీ వచ్చినప్పుడే అవవల్సింది ఉద్యోగం - ట్రెయినింగు తరవాత చూసుకోవచ్చు!"

ప్రాణంలేని భర్త ప్రక్క [illegible]గపు దండెమీద కూర్చుంది నాగమణి—

బండినాయుడు నరసయ్య అప్పుడే బయటకు వెళ్లాడు తరువాయి ఏర్పాట్లన్నీ చెయ్యడానికి—

వీధిలోని వారంతా ఉదయమే వచ్చి జాలిచూపించి ఓదార్చి వెళ్లేరు

ముసలి సోమిదేవమ్మ వచ్చింది - జాలి చూపించి, ఓదారుస్తూ, ఎప్పుడో పోయిన కొడుకుకోసం కూనిరాగా లోకపావుగంట తీసివెళ్ళింది - పనిమనిషి అప్పికూడా వచ్చి వెళ్ళింది - పాపం దానికి పని ఒత్తిడి. లేకపోతే అంతా అయ్యేవరకూ తనూ ఉండును - మంగలి పైడయ్య ఒచ్చేడు - విచారాన్నభినయిస్తున్నట్టు ముఖం పెట్టి బైటకువెళ్లి, తన అభిప్రాయం ఎవరికీ అక్కరలేకపోయినా వెలిబుచ్చాడు - "మా గొప్పిల్లాలు - లేకపోతే ఎన్ని కష్టాలెట్టేడు! ఎన్ని బాదలెట్టేడు! రెండిరోజులు తిండినేకుండా అతగాడి సేవజేసినాది" గౌరినాయుడొచ్చేడు - చాకలి బోడిగాడొచ్చేడు - అమ్మన్నొచ్చింది - వీధిలోనివాళ్లు వీధిలోనివాళ్లకి కాకపోతే మరెవ్వరు చేస్తారు సాయం! ఫరవాలేదు - తెంగబగ్గు - జరగవల్సిందంతా తాము చూసుకుంటారు - స్కూలుమాష్టర్లా? వాళ్లురారు!

ఒక్క మాష్టరుమాత్రం ఒచ్చేడు - సాంబమూర్తి - అతనికీ తాగుడు అలవాటుందేదని వదంతి - స్నేహితుణ్ణోకసారి చూశాక కాఫీతాగి ఒస్తానని వెళ్లిపోయేడతను.

క్షీరబల
(1101 మార్లు ఆవర్తితము చేయబడినది)
ప్రఖ్యాతమైన యీ మలబార్ ఔషధము అన్నిరకముల పక్షవాతము, కీళ్ల వాతములకు, యింకా యిటువంటి రకముల వ్యాధులకు ఉత్తమ చికిత్స. ఈ వ్యాధుల కిది పాటిలేనిది
బొబ్బు యొక్క లక్షణముల బట్టి, దీనిని కడుపులోకి, పైపూతకు కూడా వాడవచ్చును. నస్యముగా గూడా ఉపయోగింపవచ్చును
ఆయుర్వేదాచార్య ఎస్.మాధవ మేనన్, A.M.A.C's
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107-108, బ్రాడ్వే
మదరాసు-1
ఫోన్: 4116
చలవాలనిచ్చు వైద్యులు: డాక్టర్ ఎన్. శంకున్ని మేనన్. L. I. M.

ఊయ్యాలలోని పాప వ్రేలాడుతున్న లక్కకాయని చూస్తూ కేరింతాలు కొడుతున్నాడు. వస్తూవస్తూఉన్న ముందరి రెండుపళ్లూ, సుద్దరాళ్లలా ఉన్నాయి.

నాగమణి ముఖాన కన్నీరు కారినట్టు చార కెక్కడా లేవు - కాని ముఖం వాడిపోయింది, రెండురాత్రులు నిద్రలేక-రెండు రోజులక్రింద తెలివి లేకుండాఉన్న అతన్ని తెచ్చి పడేశారు - అప్పట్నించీ డాక్టరు - మందులు - పరిచర్య.

ఆమె మనస్సులో ఇప్పుడు ఎవ్వరిమీదా కోపంలేదు - ద్వేషంలేదు - ఒకటే ఆలోచిస్తోందామె - చురుకైన ఆ కన్నులు మూసుకపోయేయి - మరి విడవు - మరి తన కోపం, ద్వేషం ఎందుకు? ఎవరిమీద? ఆ రోజు రాత్రి! మూడునెలల క్రిందట-అతను లేచి, తుంటుకుంటూ చీకట్లో కల్సిపోయేరు- ఎందు కడ్డుపడిందికాదు తను? వెళ్లవద్దని? కాళ్లమీదపడి ప్రాథేయపడలే దెందుకు? అహంభావమా? కసా? కోపమా? కాకపోతే, ఆ స్థితిలో మనిషిని తనెందుకు వదిలేయాలి? అప్పుడు తనుచేసిన పని సరైనాదేనా అని అనుమానం కలిగింది నాగమణికి- కాని అప్పటి పరిస్థితి వేరేమో - అప్పుడా శరీరానికి ఒక మనస్సుండేది - మెదడుండేది - మాట్లాడేందుకు నోరుండేది - "నీ పిల్లడు!" ఏం మాట! ఎవరి పిల్లడు? అతని బిడ్డమాత్రం కాదూ పాప! అతను మనిషేనా ఆమాట లనడానికి?—కాని ఇప్పటి స్థితి వేరు - ఈ శరీరంలో ఇప్పుడు జీవం లేదు - తను కోపం చూపినా, జాలి చూపినా, ప్రేమచూపినా అందుకోనేందుకు, తిరిగి జవాబివ్వడానికి ఆ బొందెలోని మనిషి రెక్కలొచ్చి గాలిలోకి ఎగిరిపోయేడు - ఇప్పుడింక తనకులేదు నరకం కాని, స్వర్గంకాని - తన ఊపిరిఉండగా ఈ ప్రపంచంనుంచి తన్నెవ్వరూ అక్కడికి పంపలేరు!

నరసయ్యా, గవిరినాయుడూ కల్సి కట్టె పూర్తిచేశారు చడీ చప్పుడూ లేకుండా - స్కూలుమాష్టరు సాంబమూర్తి, చాకలిబోడిగాడు, సోమిదేవమ్మ పెద్దకొడుకూ బైట కూర్చొని రాజకీయాలు చర్చిస్తున్నారు ఈలోగా - సాంబమూర్తికి మనిషి ఎచ్చుతక్కువలుగూర్చి ప్రమేయం లేదు - రాజకీయాలే కాదు, ప్రపంచంలో మనిషికి సంబంధించిన సమస్యలన్నీ చర్చిస్తాడు పనిమనిషి అప్పితోనన్నాసరే దానికీ సంభాషణ ఇష్టంఉండాలికాని - ప్రస్తుతం 'అటమిక్ థియరీ' బోధపరుస్తున్నాడు బోడిగాడికి.

కప్పిఉన్నదుప్పటి తొలగించి ఒకసారి ముఖం చూడాలన్న కోరిక కలిగింది నాగమణికి - అనుకున్నది, ఆచరణలో పెట్టింది వెంటనే - నుదుట ఆనాడు తగిలిన దెబ్బ మచ్చకట్టింది, నల్లగా - నిద్రపోతున్నప్పుడుండే పాప కళ్ళలాఉన్నాయతనికళ్లు - ఎంత నీరసంగా, అమాయకంగా ఉంది ముఖం! ఈముఖంమండేనా తనువింది హాయినిచ్చేమాటలు? ఆ పెదవులేనా తన్ను తీసుకవెళ్లేయి స్వర్గానికి! మూసుకున్న ఆకన్నులేనా వశపరచుకున్నాయితన్ను! స్వర్గాన్ని చూపించిన అకళ్లే, ఆ పెదవులే ఆముఖమే తిరిగి తీసుకపోయింది నరకానికి తన్ను - ఆ గుండెలో ఇదివరకు దాగుండే మనిషేనా చేయించే డీపనులన్నీ ఏమీతెలియని దేహం చేత? కోరికలు, ఊహలు, కోపం, అసూయ, అనుమానం, ద్వేషం, క్రూరత్వం, ఈ అనుభూతులన్నీ ఆ ఒక్క ఒంటిలోనే కలిగాయా?

ఆలోచనల నక్కడ కాపింది, నాగమణి. దుప్పటి తిరిగి ముఖంమ్మీద కప్పాలనిపించలేదామెకి. గౌరినాయుడు, నరసయ్య, సాంబమూర్తిగదిలో కొచ్చారు - నాగమణి లేచి నిల్చుంది - కొద్దిగా ఆగమని చెప్తామనుకుంది. కాని మాటలు రాలేదామె నోటినుంచి -

ముగ్గురూకల్సి సాయంపట్టారా దేహాన్ని. నాగమణి తలుపుచాటున ఉండి జరిగేది చూస్తోంది - కట్టెలేచి, నలుగురి భుజాలమీదా తేలుతూ యానం సాగించింది, "నారాయణ" శబ్దం మధ్య -

నాగమణి చూసింది ఆఖరుసారిగా, అంతిమయానం చేస్తున్న తన దేహపు సగపాలుని - ఒక పాత్ర నాటకరంగంనుంచి పోతోంది - ఒకఆశ్వాసం అంతమయింది - కట్టె మలుపు తిరిగి మరి కనుపించలేదు.

నాగమణి మనస్సులో మెరిసింది ఇప్పటివరకూ మరుగుపడ్డ ఒక నిజం. తను ప్రాణంగా ప్రేమిస్తోం దతనిని!! కాని నిందని ఆ ఆకర్షణీయమైన కళ్లమీదవేస్తూ- అతను కొట్టినా, తిట్టినా, అవమానపరచినా ఓర్చింది - ఎందుకని? ఆ రాత్రి ఇష్టం లేదనుకుంటూ అతనికి పరిచర్య చేసింది-పడుక్కొని విశ్రాంతి తీసుకోమంది - ఎందుకు చేసిం దివన్నీ - తిరిగి స్వర్గసీమని చవిచూద్దామన్న ఆశతోనా? ఇప్పుడు తిరిగి రారు మరి అతను - ఎవరికోసం నిరీక్షిస్తుందింక? దేనికోసం ఇంక ఆశ!

ఈ నిజం మనస్సులో మెరియగానే ఆమె కళ్లనుండి నీరు కాలువలుకట్టి కారడం ప్రారంభించింది - అతను మరి రారు! మరి రారు!! కళ్ళు కప్పుకొని వెక్కి వెక్కి ఏడుస్తూ గదిమూలకు వెళ్లి నేలమీద పడి ముఖం చేతులలో దాచుకుంది. ఆ ఆశ పెట్టుకునే ఉందిన్నాళ్ళూ! మరి దేనికోసం ఆశ!

మరి ఏ ఆశా లేదు - తల నేలకేసి కొట్టుకుందామె గట్టిగా - ఎందుకని మిగిలిన బ్రతుకని మొయ్యాలి తను?

కెవ్వుమని ఏడ్చిన పాప నాగమణి నీ ప్రపంచంలోకి తెచ్చాడు. పాప ఉన్న సంగతి నాగమణికి గుర్తొచ్చింది వెంటనే- ఉదయంనుండి పాలివ్వలేదని కూడా గుర్తొచ్చింది! దిగ్గున లేచి, మరలా ఆమె పాలు కలిపి, బుడ్డీనింపి, పాప నోటి కందించింది.

అంతరించిన ఏదోఆశ మొలకెత్తిందామె మనస్సులో ఆమెకు తెలియకుండానే - ఆ చురుకైన కళ్ళు తనని వశపరచుకుంటున్నాయి - ఉండమంటున్నాయి - ఆ బోసినోటి నవ్వు ఏదో ఆశని తనకిస్తోంది - మళ్లా ఒక ఆశ! కాని దీని గడువు చాలాకాలం.

4

చిన్నదీపపు కాంతిలో మిషను కుట్టుకపోతోందా పూరింటిలో, కాలాన్ని దొర్లిస్తూ - సున్నితమైన రెండు వ్రేళ్లు ఆ మసక వెలుగులో కత్తిరించిన ముక్కల్ని కలుపుతూ కుడుత [illegible] చక్రాల లాటి కన్నులు చూ[illegible] తయారైన దుస్తునైపు - ఒక మనస్సు [illegible]లంతోపాటు దొర్లుతూ దేనికోసమో ఆశపడుతోందా ఇంటిలో! ★

నాగసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నికొక్క, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.
పి. పి. ఏ. &కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.

అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు 1/-

ఇండియన్ మెడికల్ హౌస్
లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2.